మరిన్ని ఉద్యమాలు కొనసాగిద్దాం

ఎదులాపురం, సెప్టెంబర్ 13 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితోనే ప్రజా సమస్యల పరిష్కారానికి మరిన్ని ఉద్యమాలు కొనసాగిద్దామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య అన్నారు. ఇందులో భాగంగానే 13 నుంచి 17 వరకు ప్రచార కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని కుమ్రంభీం భవనంలో తెలంగాణ సాయుధ పోరాటల కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు జగన్‌సింగ్, వినోద్, సురేశ్, రేణుక, సోయం జుగాదిరావ్, అశోక్‌సాయి, ఆనంద్ పాల్గొన్నారు.

రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

బోథ్, సెప్టెంబర్ 13: రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. శుక్రవారం బోథ్‌లో రైతులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 17 రోజులైతే వానకాలం పంట కాలం ముగిస్తున్నదని, అక్టోబర్ నుంచి యాసంగి పంటలు ప్రారంభమవుతాయన్నారు. అతివృష్టితో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. సమావేశంలో రైతులు పాల్గొన్నారు.

మాల సంక్షేమ సంఘం కార్యవర్గం

బోథ్, సెప్టెంబర్ 13: బోథ్‌లో జిల్లా నాయకులు సుభాష్, వెంకటస్వామి, నరేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం మాల సంక్షేమ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా నాలుగోసారి ఏకగ్రీవంగా ఎలుక రాజు ఎన్నికయ్యారు. అలాగే గౌరవాధ్యక్షుడిగా మల్లేశ్, ఉపాధ్యక్షుడిగా సందీప్ కుమార్, ట్రెజరర్‌గా బోడ లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీగా మెరుగు ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీగా మునేశ్వర్ సోమన్నను ఎన్నుకున్నారు. జిల్లా నాయకులు ఎలుక రాజుకు నియామక పత్రం అందజేశారు.

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 13: ఏమాయికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని గలియబాయితండాలో ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం మాల సంక్షేమ సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా సంతపూరి రాజేశ్వర్, ప్రధానకార్యదర్శిగా మాదసు అర్జున్, గౌరవాధ్యక్షుడిగా రాందాస్, ఉపాధ్యక్షుడిగా వేముల దినేశ్, సహాయ కార్యదర్శిగా కోడి రమేశ్, కోశాధికారిగా వేముల కిరణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం సభ్యులు వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలి

బోథ్, సెప్టెంబర్ 13: బోథ్ ఎక్స్ రోడ్డు వద్ద హైమాక్స్ లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్వరగా హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ గొర్ల రాజు అన్నారు. శుక్రవారం బోథ్ గ్రామ పంచాయతీ ఈవో అంజయ్యకు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ మైనార్టీ నాయకులు షేక్ ముహమ్మద్, అబ్దుల్ రజాక్, రహీమొద్దీన్ ఉన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

ఇచ్చోడ(సిరికొండ), సెప్టెంబర్ 13: సిరికొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్‌బీఎస్‌కే, అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 81 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. అవసరమున్న పిల్లలకు మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ నరేశ్, వైద్య సిబ్బంది మహేశ్, జ్యోతి, ఆప్తాల్మిక్ భాస్కర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

సోన్, సెప్టెంబర్ 13 : నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలం గంగసముందర్ గ్రామానికి చెందిన జక్కుల రాజేశ్వర్ (29) ముప్కాల్‌లో ఉన్న అత్తాగారింటికి నిర్మల్ మీదుగా బయలుదేరి వెళ్లడానికి ఆర్టీసీ బస్సు ఎక్కాడు. ఈ క్రమంలోనే సోన్ మండలం గంజాల్ టోల్‌ప్లాజాకు సమీపంలో శుక్రవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో బస్సు దిగాడు. రోడ్డు దాటుతుండగా వెనుక నుంచి అతివేగంగా వచ్చిన వాహనం ఆ యువకుడిని ఢీ కొట్టింది. తీవ్ర గాయాలై రాజేశ్వర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుడు సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు.

విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి

దిలావర్‌పూర్, సెప్టెంబర్ 13 :విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యంతో ఇష్టపడి చదువుకోవాలని అప్పుడే అనుకున్న లక్ష్యం వైపు వెళ్తామని నిర్మల్ జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని సిర్గాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న బోధన గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చేత పాఠ్యపుస్తకాలు చదివించారు. విద్యార్థులకు పరీక్షలకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఎంఈవో నర్సయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖాన సందర్శన

నర్సాపూర్(జీ) , సెప్టెంబర్ 13 : మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ దవాఖానను శుక్రవారం ప్రత్యేకాధికారి అంజి ప్రసాద్ రెడ్డి సందర్శించారు. రోగులకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. దవాఖాన ప్రాంగణంలో పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో పుష్పలత, ప్రభుత్వ వైద్యురాలు, ఎంపీవో తిరుపతి రెడ్డి, కార్యదర్శి వీణారెడ్డి, వైద్య సిబ్బంది ఉన్నారు.

గేదెను దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు

నర్సాపూర్ (జీ), సెప్టెంబర్ 13 : రాంపూర్ అనుబంధ గ్రామమైన నసీరాబాద్‌లో గుర్తు తెలియని వ్యక్తులు గేదెను దొంగలించారు. వివరాలకు వెళ్లితే ..గురువారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన బడగరి మల్లేశ్ గేదెను జాతీయ రహదారి 61 రోడ్డు పక్కనే ఇంటి దగ్గర కట్టివేయగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. దాని విలువ రూ. 30వేలు ఉంటుంది. మల్లేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

24 నుంచి జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 13: నిర్మల్ సోఫినగర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24, 25తేదీల్లో జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. సైన్స్ మేళా, జానపద నృత్యం (బృందం), జానపద నృత్యం(వ్యక్తిగత), జానపద గీతాలు(బృందం), జానపద గీతం(వ్యక్తిగత), హస్తకళ, వస్త్రకళ, ఆర్గో ఉత్పత్తులు, కథారచన, పెయింటింగ్, డిక్లమేషన్/ ఎల్యుకేషన్, కవిత్వం పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు ఈ నెల 21 వరకు జిల్లా యువజన క్రీడల శాఖ , నిర్మల్‌లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

నిందితుడి నుంచి కత్తి స్వాధీనం

తాంసి(భీంపూర్), సెప్టెంబర్ 13: భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన నారాయణ హత్య కేసులో మహారాష్ట్ర మాండ్వి పోలీసులు శుక్రవారం రాత్రి క్రైమ్ సీన్ రికన్‌స్ట్రక్షన్ నిర్వహించారు. రిమాండ్‌లో ఉన్న దేవన్న ఇంటి నుంచి కత్తి, రక్తపు మర్కలతో ఉన్న షర్ట్ స్వాధీనం చేసుకున్నారు. మృతుడు నారాయణ భార్య కొన్ని ఆధారాలను దహనం చేసినట్లు తెలుసుకుని, ఆ బుడిదను కూడా స్వాధీనం చేసుకున్నారు. మరో మహారాష్ట్ర పోలీస్ టీం అక్కడే మకాం ఉన్నట్లు తెలిసింది.

బోథ్: పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

ఇచ్చోడ: సిరికొండలో ..

తాంసి: పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

తలమడుగులో..

బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు

- ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలపై గులాబీదండు ఆగ్రహం

ఉట్నూర్, సెప్టెంబర్ 13: బీఆర్ఎస్ నాయకుల అరెస్టు అనైతికమని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్తిగా రాక్షసపు పాలన జరుగుతుందన్నారు. ప్రశ్నించిన గొంతులను నొక్కడం చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి వాటిని మరిపించేందుకు బీఆర్ఎస్ నాయకులను అరెస్టులకు పాల్పడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధిచెబుతారన్నారు. కార్యక్రమంలో మహేందర్, సత్తన్న, భూమన్న, ముజీబ్ ఉన్నారు.

బోథ్/ఇచ్చోడ/తాంసి/తలమడుగు, సెప్టెంబర్ 13: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీమంత్రుల అరెస్టులను నిరసిస్తూ హైదరాబాద్‌లో శుక్రవారం బీఆర్ఎస్ నిరసనకు పిలుపునిచ్చింది. మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపు మేరకు బోథ్, ఇచ్చోడ, సిరికొండ, తాంసి, తలమడుగు మండలాల నుంచి హైదరాబాద్‌కు వెళ్లేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ నాయకులకు పోలీసులు ఎక్కడికక్కడే అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఇచ్చోడ మండలాధ్యక్షుడు ఎనుగు కృష్ణారెడ్డిను హౌస్ అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ బోథ్ మండల కన్వీనర్ డి.నారాయణ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎస్.రుక్మాజ్ సింగ్, ఎల్క రాజు, ప్రవీణ్, బుచ్చన్న, బొడ్డు శ్రీనివాస్, సిరికొండలో నాయకులు పెంటన్న, బియ్యాల మల్లేశ్, తొకల చందు, రాజన్న, తాంసిలో బీఆర్ఎస్ యువ నాయకుడు కౌడాల మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ ముచ్చ రఘు, నాయకులు మలపతి అశోక్, గంధ్రత్ అశోక్, రజినీకాంత్ రెడ్డి, కారే మోహన్, రాజేశ్వర్, బెట్టింగ్ ఆశన్న, అండె అశోక్, రాళ్లబండి భాస్కర్, సతీశ్, తలమడుగులో బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్, మండల కన్వీనర్ తోట వెంకటేశ్, యువ నాయకులు అభిరాం రెడ్డి, కేదారేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంటి, రవి ఆసం, నవీణ్ రెడ్డి, వెంకన్న, రవికాంత్ యాదవ్, నాయకులు ఉన్నారు.

భైంసాటౌన్/కుంటాల/ఖానాపూర్‌టౌన్/కడెం/పెంబి, సెప్టెంబర్ 13 : భైంసా, కుంటాల, ఖానాపూర్, కడెం, దస్తురాబాద్, పెంబి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు మందస్తు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లో మాజీమంత్రి హరీశ్‌రావుతో పాటు పలువురిని అరెస్టు చేసిన నేపథ్యంలో బీఆర్ఎస్ అధిష్టానం ఛలో హైదరాబాద్ పిలుపునిచ్చింది. దీంతో బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌కు వెళ్లకుండా ముందు జాగ్రత్త చర్యగా శుక్రవారం వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని భైంసా మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పెంబిలో బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అరెస్టు అయిన వారిలో భైంసాలో బీఆర్ఎస్ నాయకులు ఓరగంటి సాయన్న, సిరిమాన్ ముత్యం, కత్తి శ్రీనివాస్, సంతోష్, అందె గంగయ్య, కుంటాలలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, సోషల్ మీడియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటవార్ దశరథ్, అనిల్, ఖానాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు కల్వకుంట్ల నారాయణ, రామునాయక్, తాళ్లపల్లి రాజ గంగన్న, కొక్కుల ప్రదీప్, శనిగారపు శ్రావణ్, కారింగుల సుమన్, నరేందర్, కడెంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మెలుగూరి రాజేశ్వర్‌గౌడ్, మండలాధ్యక్షుడు నల్ల జీవన్‌రెడ్డి, జడ్పీ కో-ఆప్షన్ మాజీ సభ్యుడు రఫీక్‌హైమద్, నాయకులు ముబారక్‌బిన్ మహ్మద్, గౌసోద్దీన్, కుమ్మరి రంజిత్, దస్తురాబాద్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, నాయకులు రాజన్న రస్యయ్య, కమలాకర్ గౌడ్, బొమ్మెన గోపి, సురేశ్ నాయక్, దాసరి సుధాకర్, విజయ్ కుమార్, అప్పని రాజు, చించోలి రాములు, రాజు, రాజేందర్, పెంబిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, నాయకులు బైరెడ్డి గంగారెడ్డి, పూర్ణచందర్ గౌడ్, కున్సోత్ విలాస్, గాండ్ల శంకర్, సుతారి మహేందర్, సోన్న రాజేందర్, రమేశ్ ఉన్నారు.

ఇంద్రవెల్లి/నార్నూర్, సెప్టెంబర్13: ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ మండలాల బీఆర్ఎస్ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఇంద్రవెల్లి మండలాధ్యక్షుడు మారుతిపటేల్ డోంగ్రే మాట్లాడుతూ. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడికి నిరసనగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నా పిలుపుమేరకు నాయకులు తరలివెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ ఇంద్రవెల్లి మండల కోఆర్డినేటర్ షేక్ సుఫియాన్, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అమ్జద్, నార్నూర్‌లో సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ ఆడే సురేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖానీం, ఉపాధ్యక్షుడు రాథోడ్ శివాజీ, నాయకులు సుల్తాన్‌ఖాన్, సుభాష్, గాదిగూడలో నాయకులు ఆడా రాజేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ యోగేశ్, కోఆప్షన్ మాజీ సభ్యుడు జండే బాబు, మాజీ సర్పంచ్ జవాదే భారత్, కోటంబే దిగంబర్‌ను ఉన్నారు.

అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

బేల, సెప్టెంబర్ 13 : అక్రమ అరెస్టులకు భయపడేది లేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ఎమ్మెల్యేగా గెలిచిన పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను రేవంత్ రెడ్డి ప్రోత్సహించడం సరికాదని అన్నారు. పది సంవత్సరాల్లో ఎప్పుడు కూడా అల్లర్లు కనిపించలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ ఈ అల్లర్లు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మా నాయకునికి మద్దతు తెలపడానికి వెళ్తే మమ్మల్ని అరెస్టు చేయడం సమంజసం కాదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంభీర్ ఠాక్రే, సతీష్ పవార్, విపిన్, మాస్క్ తేజరావ్, నాయకులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 13: అక్రమ అరెస్టులు సరి కాదని బీఆర్ఎస్ యువజన సంఘం మండలాధ్యక్షుడు డుబ్బుల చంద్రశేఖర్ అన్నారు. బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆదేశాల మేరకు మాజీమంత్రి హరీశ్‌రావు అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్‌కు బయలుదేరిన బజార్‌హత్నూర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు, (పీఏసీఎస్) డైరెక్టర్ చట్ల వినిల్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

ఎదులాపురం, సెప్టెంబర్ 13 : హైదరాబాద్‌కు తరలివెళ్లకుండా బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లను ముందస్తుగానే పోలీసులు అరెస్టు చేసి వన్ టౌన్, టూ టౌన్, రూరల్, మావల పోలీస్ స్టేషన్లకు తరలించారు. అరెస్టు అయిన వారిలో కౌన్సిలర్లు కొండ గణేశ్, పందిరి భూమన్న, అశోక్ స్వామి, రామెల్లి లక్ష్మణ్, ప్రకాశ్, నాయకులు పవార్ సంజయ్, తదితరులు ఉన్నారు.

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 13: మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఇచ్చిన పిలుపు మేరకు నిర్మల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న బీఆర్ఎస్ కోఆర్డినేటర్ రాంకిషన్‌రెడ్డి, లోలం శ్యాంసుందర్‌రెడ్డితో పాటు ముఖ్య నేతలను పోలీసులు శుక్రవారం ఉదయం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాంకిషన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్య పూరితంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోందన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే గాంధీ ఆయన అనుచరులు దాడి చేయడం అప్రజాస్వామికన్నారు. ఒక వీధి రౌడీలాగా ప్రవర్తించిన గాంధీని, ఆయన అనుచరులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ముఖ్య నేతలు లోలం శ్యాంసుందర్‌రెడ్డి, నజీరొద్దీన్, అక్రమ్ అలీ, రిజ్వాన్, మసూద్ ఉన్నారు.

నర్సాపూర్ (జీ), సెప్టెంబర్ 13 : నర్సాపూర్(జీ) మండలం గొల్లమాడ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట అయిన వారిలో నాయకులు భాస్కర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఎన్ రమేశ్. రమేశ్, రాజాగౌడ్, పోశెట్టి ఉన్నారు.

ఎదులాపురం: టూ టౌన్‌లోలో వార్డు కౌన్సిలర్లు

నార్నూర్‌లో...

బేల: పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

దస్తురాబాద్: పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

కుంటాలలో..

ఇంద్రవెల్లిలో..

నర్సాపూర్(జీ)లో..

బజార్‌హత్నూర్‌లో..

కలప అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

ఖానాపూర్ టౌన్, సెప్టెంబర్ 13: టైగర్ రిజర్వ్ ఫారెస్టు నుంచి అక్రమంగా కలప, ఇసుక తరలిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని, అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని ఖానాపూర్ ఎఫ్ఆర్‌వో కిరణ్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వ్ ఫారెస్టు నుంచి కలప, ఇసుకను అక్రమంగా తరలిస్తే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అటవీ సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

నిమజ్జన ప్రాంతం పరిశీలన

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్ 13: నిర్మల్‌లో వినాయక నిమజ్జనం సందర్భంగా బంగల్‌పేట్ చెరువు ప్రాంతాన్ని బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్ పరిశీలించారు. నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, కౌన్సిలర్లు ఉన్నారు.

బావి పొరులుగా మారాలి

బోథ్, సెప్టెంబర్ 13: బోథ్‌లోని సాయినగర్‌కు చెందిన బడీడు ఇద్దరు పిల్లలను ప్రభుత్వ జిల్లా సెకండరీ (బాలుర) పాఠశాలలో 6,7వ తరగతి మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ తరపున అడ్మిషన్ చేశారు. పిల్లలు బాల కార్మికులు కాకుండా బావి పొరులుగా మారాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మాసం అనిల్, ప్రధానోపాధ్యాయులు మహమూద్, ఉపాధ్యాయులు ఆర్టీవీ ప్రసాద్, సిబ్బంది, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ పద్ధతులపై అవగాహన

సారంగాపూర్, సెప్టెంబర్ 13: తాండ్ర(జీ) గ్రామ పంచాయతీ భవనంలో సెంటర్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (సీఆర్‌డీ) ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు నూతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల సీఆర్డీ కో-ఆర్డినేటర్ సుల్తాన్, రాంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పండుగలను ఉత్సాహంగా జరుపుకోవాలి

భైంసా, సెప్టెంబర్ 13 : పండుగలను ప్రశాంత వాతావరణంలో ఉత్సాహంగా జరుపుకోవాలని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పెండెపు కాశీనాథ్ అన్నారు. శుక్రవారం గాంధీ గంజ్‌లో 500ల మంది విద్యార్థినులు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థినులు, సభ్యులు పాల్గొన్నారు.

లడ్డూ వేలం

తాంసి, సెప్టెంబర్ 13: తాంసి మండలం పొన్నారి శ్రీమురళీకృష్ణ ఆలయంలో వినాయక లడ్డు వేలం పాటు నిర్వహించారు. యువకుడు తొగరి సురేందర్ రూ.లక్షా 11 వేలకు లడ్డును దక్కించుకున్నారు. దీంతో సుందర సత్సంగ్ సభ్యులు గ్రామస్తులు యువకుడిని అభినందించారు.

ఎస్సీ వర్గీకరణ కమిటీని రద్దు చేయాలి

లక్ష్మణచాంద, సెప్టెంబర్ 13 : ఎస్సీ వర్గీకరణ కమిటీని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ మండల కన్వీనర్ మెట్టు ప్రసాద్, నాయకులు జెడ్డి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సీలను వర్గీకరణ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిచ్చురేపుతున్నాయన్నారు. వర్గీకరణ కమిటీని ప్రభుత్వం ఉపసంహరించుకోకుంటే మాలలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

మహాలక్ష్మీ పథకం పత్రాలు అందజేత

దస్తురాబాద్, సెప్టెంబర్ 13 : దస్తురాబాద్‌లోని రేషన్ దుకాణం(3521010)లో శుక్రవారం లబ్ధిదారులకు మహాలక్ష్మీ పథకం(గ్యాస్ సిలిండర్ సబ్సిడీ) పత్రాలను ఎంపీవో రమేశ్ రెడ్డి అందజేశారు.అన్ని రేషన్ దుకాణాలలోని రేషన్ డీలర్లు లబ్ధిదారులకు మహాలక్ష్మీ పథకం పత్రాలు అందజేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేఖర్, రేషన్ డీలర్ల సంఘం మండలాధ్యక్షుడు కోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

అదృశ్యమైన ఐదేళ్ల చిన్నారి..శవమై కనిపించింది

కుభీర్, సెప్టెంబర్ 13 : కుభీర్ మండలం అంతర్ని గ్రామంలో ఈ నెల 9వ తేదీన వినాయక మండపానికి వెళ్లివస్తానని చెప్పి అదృశ్యమైన రాథోడ్ వర్ష(5) శుక్రవారం రాత్రి గ్రామంలోని ఓ నీరు నిలువ ఉన్న పెంటకుప్పపైన శవమై కనిపించింది. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇదిలా ఉండగా చిన్నారి తల్లిదండ్రులు, బంధువులు గురువారం గ్రామంలోని పలు ఇండ్లలోకి వెళ్లి బీరువాలు, పెట్టెలు తెరిచి వెతికినట్లు సమాచారం. ఇండ్లలో వెతికిన మరుసటి రోజే చిన్నారి శవమై కనిపించడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల 10న కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్ఐ రవీందర్, భైంసా రూరల్ సీఐ నైలు నాయక్, భైంసా రూరల్ ఎస్ఐ శ్రీనివాస్ అంతర్ని గ్రామానికి చేరుకుని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో విచారణ చేపట్టారు. పూర్తి వివరాలను సేకరించి దర్యాప్తును ముమ్మరం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. శనివారం కల్లా కేసును ఛేదించనున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

ముథోల్/తానూర్/నార్నూర్/ భీంపూర్ సెప్టెంబర్ 13 : ముథోల్, తానూర్ మండలంలోని హిప్నెల్లి, మొగిలి, ఝరి(బీ), బోల్సా, కోలూర్‌తండా, ఎల్వత్, ఉమ్రి(కే) మసల్గతండా, నార్నూర్ మండలం మాన్కాపూర్, భీంపూర్ మండలం అంతర్గాం గ్రామాల్లో శుక్రవారం వినాయక నిమజ